నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

బుధవారం 22 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 22, 2023
HYDERABAD
పేజీలు : 16
PAGES





అమీర్‌పేట్‌లో మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు భారీగా హాజరైన జనం. (ఇన్‌సెట్‌లో) మారేడ్‌పల్లిలో రోడ్‌షోలో పాల్గొని కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితతో కలిసి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

# కారును గెలిపిద్దాం నగరాన్ని కాపాడుకుందాం

## కంటోన్మెంట్‌ను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలి

కంటోన్మెంట్‌వాసుల కష్టాలను తీర్చేది బీఆర్ఎస్సే

జీహెచ్‌ఎంసీ తరహాలో ఉచిత మంచినీటి సరఫరా చేస్తున్నాం

రూ. 47 కోట్ల పెండింగ్ బిల్లుల మాఫీ

అల్వాల్‌లో వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ దవాఖాన

దమ్మున్న తలసానితోనే షాన్‌దార్ సనత్‌నగర్

హైదరాబాద్‌ను కాపాడుకుందాం..

బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

సెంటర్ స్ప్రెడ్‌లో..



మహంకాళి చౌరస్తాలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు పగిడిని అలంకరింపజేస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

**'కంటోన్మెంట్‌ను జీహెచ్‌ఎంసీలో** విలీనం చేయాలని బీఆర్ఎస్ కోరుతున్నా... కేంద్రం నుంచి స్పందన లేదు. కేసీఆర్ మరోసారి గెలిచిన తర్వాత తెలంగాణ సాధించుకున్నట్లుగానే కేంద్రం మెడలు వచ్చి కంటోన్మెంట్‌ను బల్దియాలో విలీనం చేసేలా ఒత్తిడి చేస్తాం' అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవర్గాల పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థులు లాస్యనందిత, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు మద్దతుగా ఆయన పలు రోడ్‌షోలలో ప్రసంగించారు. కంటోన్మెంట్‌వాసుల కష్టాలను తీర్చే బాధ్యత బీఆర్ఎస్ సర్కారుదేనని మరోసారి భరోసా ఇచ్చారు. ఇప్పటికే కంటోన్మెంట్‌లో జీహెచ్‌ఎంసీ తరహాలో ఉచిత మంచినీటి సరఫరా చేస్తున్నామని, రూ. 47 కోట్ల పెండింగ్ బిల్లులను మాఫీ చేశామని చెప్పారు. అల్వాల్‌లో వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మించి ప్రజలకు వైద్య సేవలను మెరుగుపరుస్తామని అన్నారు. ఇక షాన్‌దార్ సనత్‌నగర్ దమ్మున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తోనే సాధ్యమన్నారు. పైరవీలు, పంచాయితీలకు పోకుండా ప్రజల కోసం కష్టపడే నాయకుడు తలసాని అని కొనియాడారు. అలాంటి నాయకుడు సనత్‌నగర్‌లో ఉండటం ప్రజల అదృష్టమన్నారు. తెలంగాణకు ఎకానమిక్ ఇంజిన్ అయిన హైదరాబాద్‌ను కాపాడుకోవాలని, అందుకోసం బీఆర్ఎస్ అభ్యర్థులు లాస్యనందిత, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

ధరణి

## ధరణి ఎత్తేస్తే... బతుకులు ఆగమే

రైతులకే భూములపై సర్వహక్కులు

3 గంటల కరెంటుతో మిగిలేది కన్నీళ్లే

10 హెచ్‌పీ మోటార్లు.. భస్మాసుర హస్తం

కాంగ్రెస్ వస్తే వ్యవసాయమే ఖతం

రైతుల నోట ఒకటే మాటే..

మళ్లీ సారు.. హ్యాట్రిక్ సర్కారు

2